మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :246 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 04-02-2025 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


### కులగణన సర్వేపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..

## తెలంగాణలో పొలిటికల్ హీట్..



స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ, మండలి ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. సమగ్ర కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై ముందుగా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అనంతరం ఈ నివేదికలపై అసెంబ్లీలో చర్చ జరగనుంది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలమంటూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. అయితే సీఎం రేవంత్ మాత్రం దీనిపై వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ చర్చలో బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యులనూ భాగస్వాములను చేసి.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారు.బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేఈ సమావేశాల్లో బీఆర్‌ఎస్‌ను టార్గెట్ చేసేందుకు కాంగ్రెస్ ఏ విధంగా వ్యవహరించబోతోందనే అంశంపై ఆ పార్టీ నేతలు సంకేతాలు ఇస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఓ సర్వేను చేపట్టారు. రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులు తెలుసుకోవడానికి ఈ సర్వే చేపడుతున్నట్టు అప్పట్లో బీఆర్ఎస్ నేతలు తెలిపారు. అయితే ఆ సర్వే వివరాలను గత కేసీఆర్ సర్కార్ ఎందుకు బయటపెట్టలేదన్నది కాంగ్రెస్, బీజేపీల నుంచి ఇప్పటికీ వినిపిస్తున్న వాదన. తాజాగా అదే అంశంపై బీఆర్‌ఎస్‌ను టార్గెట్ చేశారు కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ. సమగ్ర కుటుంబ సర్వేను రాజకీయాల కోసం వాడుకున్నారు–అద్దంకిబీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సర్వే ద్వారా ప్రజల స్థితిగతులు తెలుసుకుని ఎన్నికల్లో తాయిలాలు ఇచ్చేందుకు దాన్ని వాడుకున్నారని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే అలాంటిది కాదన్నారు.కులగణన సర్వే తప్పుల తడక అంటున్న బీఆర్ఎస్అయితే బీఆర్ఎస్ మాత్రం కులగణన సర్వేను తప్పుల తడక అని విమర్శిస్తోంది. సర్వే చేయకుండా కులగణన నివేదిక ఇచ్చారని.. ఎన్నికల కోసమే హడావుడి సర్వే చేశారని ఆరోపించారు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్.. కులగణన సర్వేపై చర్చ కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నప్పటికీ.. ఈ అంశంలో బీఆర్‌ఎస్‌ను ఎదుర్కోవడానికి, టార్గెట్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ముందస్తు వ్యూహంతోనే ఉన్నట్టు కనిపిస్తోంది. మరోవైపు ఈ సమావేశంలో అధికార, విపక్షాల మధ్య ఏ రకమైన మాటల తూటాలు పేలబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

### లోక్‌సభలో రాహుల్ గాంధీ

## సంచలన వ్యాఖ్యలు..



తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన కులగణన గురించి ప్రస్తావించారు.. తెలంగాణలో కులగణన పూర్తి చేశామని, 90 శాతం జనాభా ఈ వర్గాలే ఉన్నట్టు తేలిందన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ 2లో

## వేటు తప్పదా..



తెలంగాణలో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అయితే సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 10న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరగనున్న నేపథ్యంలో కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రమంలో రాజ్యాంగం నిర్దేశించిన చట్టం ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపుదారులను రక్షించడం అసాధ్యమని కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

### గ్రూప్-1 అభ్యర్థులకు గుడ్ న్యూస్..

## సుప్రీంకోర్టు తీర్పు ఇదే..




హైదరాబాద్: గ్రూప్-1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నేడు(సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. గతంలో గ్రూప్-1 నియామకాలకు సంబంధించి పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసుల అడ్డంకులు తొలగిపోవడంతో టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయనుంది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే కావడం విశేషం.కాగా, తెలంగాణలో గ్రూపు-1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకూ జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం 563 పోస్టులకు గానూ 31,403 (క్రీడల కోటా కలిసి) మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అయితే జీవో 29ను రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజకీయ పార్టీలు సైతం వారికి మద్దతు తెలపడంతో ఆందోళనలు తీవ్రతరం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో లాఠీ ఛార్జ్ సైతం జరిగింది. పెద్దఎత్తున నిరసన తెలిపిన అభ్యర్థులు ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వారికి ఎదురుదెబ్బ తగలడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. పరీక్షలు మొదలైన రోజే కేసు విచారణకు రావడంతో పరీక్షలు నిలిపివేసేందుకు కోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అయితే నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసింది.

### సోనియాగాంధీపై సభాహక్కుల

## ఉల్లంఘన నోటీసు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీపై బీజేపీ ఎంపీలు సోమవారంనాడు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జనవరి 31న పార్లమెంటు సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగంపై సోనియాగాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని అందులో పేర్కొన్నారు. 'భారత రాష్ట్రపతికి వ్యతిరేకంగా రాజ్యసభ ఎంపీ సోనియాగాంధీ చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్రపతి స్థాయి, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ అంశానికి ఉన్న తీవ్రతను పరిగణనలోకి తీసుకుని ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి" అని బీజేపీ ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌కు విన్నవించారు. సోనియాగాంధీ వ్యాఖ్యలు గిరిజన వ్యతిరేక భావజాలంతో కూడుకున్నాయని ఎంపీలు ఆరోపించారు. పార్లమెంటు పవిత్రత, నిబంధనల పరిరక్షణకు, ప్రజాస్వామ్య సంస్థలు సమర్థవంతంగా పనిచేసేందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రాజ్యసభ చైర్మన్‌ను కోరారు.

## విద్యా వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



సిద్దిపేట జిల్లా: తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని ఇవాళ(సోమవారం) వర్గల్ మండల కేంద్రంలోనీ శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు 2లో

### చెట్టు కింద విద్యార్థులతో

## మోదీ ముచ్చట్లు.



న్యూఢిల్లీ: విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర 2లో

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ కీలక సమావేశం

హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణపై సోమవారం కేబినెట్ సబ్ కమిటీ . ఏకసభ్య కమిషన్ కీలక సమావేశం నిర్వహించనుంది. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు సచివాలయంలో సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో భేటీ జరగనుంది. ఈ సందర్బంగా ఎస్సీ వర్గీకరణ అమలుపై ఏకసభ్య కమిషన్ సబ్ కమిటీకి నివేదికను ఇవ్వనుంది. ఆగస్టు1, 2024న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం తెలంగాణ సర్కార్ కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ సూచన మేరకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో



ఏకసభ్య కమిషన్ నియామకమైంది. దీంతో జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఎస్సీ వర్గీకరణపై నివేదికను సిద్ధం చేసింది. ఫైనల్ రిపోర్టును కమిషన్ సోమవారం సబ్ కమిటీకి అందజేయనుంది. ఎస్సీ వర్గీకరణ నివేదికను మంగళవారం నాటి కేబినెట్, అసెంబ్లీ సమావేశాల్లో పెట్టి ప్రభుత్వం ఆమోదించనుంది.

# లోక్‌సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు..

వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు రాహుల్‌గాంధీ. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించలేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడిపోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

# చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు.

మోదీ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీ విద్యార్థులతో మోదీ సోమవారంనాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యా విధానంపై విమర్శలు గుప్పించారు. "తొమ్మిదవ తరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను వాళ్లు (ఆప్ ప్రభుత్వం) అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్న వాళ్లనే పైతరగతులకు పంపిస్తున్నారని తెలిసింది. సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది" అని విద్యార్థులతో ప్రధాని అన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మీరిచ్చిన హామీలైన అమలు చేయండి

## మేకపోతుల వెంకటరమణ కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు.



**కాజీపేట జనవరి 3 నమస్తే హైదరాబాద్**

కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. సోమవారం కాజీపేట లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇటీవల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని, ఏడాది కాలంలో ఎన్నోసార్లు మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. ప్రమాద నివారణకు పదివేల సేఫ్టీ కీట్టులు తప్ప ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడాది నుండి ఇవ్వడం లేదని మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం ఈ ఐదు నెలల కాలంలో పదివేలు మాత్రమే పంపిణీ చేశారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్, టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనములోని ప్రాజెక్టు ప్రారంభించాలని అన్నారు. ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని వీటిని వెంటనే కొనసాగించాలన్నారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు, అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన కల్లుగీత కార్మిక సంఘం సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసయ్య గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి నరసయ్య మెరుగు వీరస్వామి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోతి సాంబరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగపురి రాజయ్య సదానందం కాజీపేట మండలం అధ్యక్షుడు మూడో రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చలో ఇందిరాపార్క్ కార్మికుల గర్జనను విజయవంతం చేయండి



**తార్నాక ఫిబ్రవరి 3 (నమస్తే హైదరాబాద్)**

హైదరాబాద్ జిల్లా, కొలకలురి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ కార్మిక సమైక్య ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో తెలంగాణ సమైక్య పోస్టర్ని ముఖ్య అతిథి అయిన భారత్ భూషణ్, కలకోటి రామన్న ఆవిష్కరించడం జరిగింది.

భారత్ భూషణ్ మాట్లాడుతూ చలో ఇంద్ర పార్క్ 27 ఫిబ్రవరి జరగబోయే కార్మికుల గర్జనను విజయవంతం చేయాలనీ అందరికీ తెలిపారు.

కొలకలూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కార్మిక సమైక్య పోస్టర్ని ఆవిష్కరించిన భరత్ భూషణ్ కి ధన్యవాదాలు తెలుపుతూ, మనం అందరం కలిసి చలో ఇంద్ర పార్క్ 27న ఫిబ్రవరి జరగనున్న కార్మికుల గర్జనను విజయవంతం చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి ఆర్ శ్రీనివాస్ రాజు, ఎస్పీ శివన్న, రాష్ట్ర అధ్యక్షులు చిలుముల సుజాత, ఉత్తర తెలంగాణ ఇన్చార్జ్ కాషా గాని యాదగిరి గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కన్న కిషోర్ గౌడ్, కాలకోటి భాస్కర్, పి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కేంద్రాన్ని పర్యవేక్షించిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్

**నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్** : కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ప్రజా పాలన పథకాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు కేంద్రాన్ని ఈ రోజు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ... గతంలో ప్రజా పాలనా పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది పేర్లు ఆన్లైన్ లో రాలేదని ప్రజలు తమ దృష్టికి తీసుకోని రావటం జరిగిందన్నారు. కావున మరొసారి దరఖాస్తుల స్వీకారణ చేయటానికి కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తమ పేరు రాని వారు ఈ యొక్క ప్రజా పాలన దరఖాస్తును నింపి ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఇవ్వాలనారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటుగా జీహెచ్ఎంసీ ఏఎంసీ



శ్రావణ్ కుమార్, టాక్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సీఓ పద్మ, ఆర్పి రూప రెడ్డి, రఫియా బేగం, సీనియర్ నాయకులు నరసింహ సాగర్, సంజు, గణపతి, వీరేజ్, సాబెరా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

## ఎమ్మెల్యే పై రెండు రాష్ట్రాల్లో వెల్లివిరుస్తున్న అభిమానం

**దేవర్పుల(నమస్తే హైదరాబాద్)**: పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి పై తను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతమే గాక తెలంగాణ రాష్ట్రం దాటి ప్రక్క రాష్ట్రంలో కూడా అభిమానులు ఏర్పడి వారి జన్మదినం సందర్భంగా వారిపై ప్రేమలు, ఆప్యాయతలు వెల్లివిరుస్తున్నాయి. అందులో భాగంగా హనుమాండ్ల రాజేందర్ రెడ్డి కుటుంబ అభిమాని, ఆంధ్రప్రదేశ్ వాసి రఘు పుల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అలాగే కాకినాడలో మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాలలో కూడా కేక్ కట్ చేయించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ప్రజలు ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.





# లక్షల డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలి - బొజ్జ సైదులు మాదిగ



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 03)**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించే లక్షల డప్పులు వేలగొంతులు సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడానికి ప్రతి మాదిగ బిడ్డ పెద్ద ఎత్తున డప్పు సంకనేసుకొని హైదరాబాదులో జరిగే మహా ప్రదర్శనకు స్వచ్ఛందంగా తరలి రావాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ మాదిగ,పడిశాల వెంకటేష్,మామిడి శ్రావణ్,బర్పటి పరశురాములు, సిహెచ్ రవి, సిహెచ్ సోమనర్సయ్య,మల్లెపాక సోమయ్య, డి వెంకన్న, జి. ఉప్పలయ్య, బి మురళి, కే ప్రవీణ్ బి దిలీప్, బి సురేష్, వి పరశురాములు,సిహెచ్ వెంకన్న, ఎ.శంకర్,గౌతమ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ధర్మాభిక్షం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేత

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల యజమాన్యంతో జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ధర్మాభిక్షం తరచూ గొడవ పడి ఏదో ఒక కారణం చూపుతూ బెదిరించేవాడని డ్రైవర్లకు లైసెన్సు ఉన్నా కూడా అనుభవం లేని డ్రైవర్లు ఉన్నారని మా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ డ్రైవర్లు తెలిపారు. బాల యేసు స్కూల్లో గత 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని అన్నారు. రెక్క ఆడితే డొక్క ఆడుతుందని అలాంటి మా బతుకులను రోడ్డుమీద వేసే ప్రయత్నం చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి కె.మన్నూరి కి వినతి పత్రం అందజేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పుట్టినరోజు వేడుకలు




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కేక్ కట్ చేయించి శాలువా కప్పి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం సీతారాంపురం గ్రామంలోని అనాధాశ్రమంలో అనాథలకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేసిన పాలకుర్తి ఇన్చార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం ప్రజల సంక్షేమమే నా ప్రాధాన్యత అని మీరు అందరూ ఆదరించే ప్రేమ నాకు శక్తినిస్తాయని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా పాలకుర్తి అభివృద్ధి కోసమే పోరాడుతానని కొనియాడారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి ఆగదని తెలిపారు. కార్యకర్తల కోసం నాయకుల కోసం ముందడుగు వేసి కష్టం వస్తే ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస సూపర్ మార్కెట్ ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్‌లో సోమవారం శ్రీ శ్రీనివాస సూపర్ మార్కెట్ ను పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ గారు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు నిత్యావసర వస్తువులు సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఈ సూపర్ మార్కెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున మార్కెట్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్ర శ్రీకాంత్ గౌడ్, మాదుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజిరెడ్డి, వంగూరు పరమేష్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## భారీ ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ మాదిగ జర్నలిస్టుల ర్యాలీ

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 03:** ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7 న హైదరాబాద్ నడిబొడ్డున కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ




శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య,పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్,వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, పోలేపాక అంజయ్య,ఆకారపు సైదులు,సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు,కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 10000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన జై భీమ్ సేవా సంఘం






**నమస్తే హైదరాబాద్ :** పల్లె పహాడ్ గ్రామం మండలం తుర్కపల్లి జిల్లా యాదాద్రి భువనగిరి పల్లెపహాడు గ్రామం జై భీమ్ సేవా సంఘం సభ్యుడు పాంగల నర్సయ్య తండ్రి బిక్షపతి 28/01/2025 నాడు అకాల మరణం జరిగింది .సంఘంలో చాలా చురుకుగా పని చేసినాడు .సంఘానికి తీరని లోటు .మంచి మనిషిని కోల్పోవడం చాలా బాధాకరం జై భీమ్ సేవా సంఘం తెలంగాణ వెవస్థాపకులు మాంధాల స్వామి గారు 10000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది .పల్లె పహాడ్ గ్రామంలో జై భీమ్ సంఘం కోశాధికారి దేశ పాండ్య బాలనర్సింహ కు కూడా 10000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.మొత్తం ఈ గ్రామంలో 20000 రూపాయలు కుటుంబ యజమాని చనిపోతే వారి పిల్లల భవిష్యత్ కొరకు చదువుల కొరకు ఇస్తున్నామని వివరించారు .జై భీమ్ సేవా సంఘం వెవస్థాపకులు మాంధాల స్వామి , మాట్లాడుతూ జై భీమ్ సేవా సంఘం చాలా మంది నిరుపేద కుటుంబాలకు అండగా ఉన్న సంఘం జై భీమ్ సేవా సంఘం సంఘాలలో అకాల మరణం జరిగినప్పుడు డ్రా ద్వారా అమౌంట్ ఇవ్వడం సంఘలాలో లేని వారికి 50కేజీల బియ్యం ఇవ్వడం ఒక్క జై భీమ్ సంఘంలో నే ఉన్నది. అని వివరించారు.ఈకార్యక్రమంలో జై భీమ్ సంఘం పల్లె పహాడ్ అధ్యక్షుడు బంటు శ్రీనివాసు, సంఘం ఉపాధ్యక్షుడు దేశ పాండ్య పెద్ద బాలయ్య , సంఘం కోశాధికారి దేశ పాండ్య అశోక్ , సంఘం సభ్యులు పాంగల లక్మయ్య ,సంఘం సభ్యులు దేశ పాండ్య రాములు , సంఘం సభ్యులు దేశ పాండ్య చిన్న బాలయ్య , పాంగల వెంకటేష్ , పాంగల నర్సయ్య , జై భీమ్ సేవా సంఘం వెవస్థాపకులు మాంధాల స్వామి,తదితరులు పాల్గొన్నారు. 01/02/2025 వ రోజున బస్వాపూర్ గ్రామంలో జై భీమ్ సేవా సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

**నమస్తే హైదరాబాద్ :** తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహరోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పితృుల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు. తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారు? ఈ కలియుగంలో తల్లిదండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు



సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను ఆదర్శంగా తీసుకొని సమాజం మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ, గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి...

## సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన..



**నమస్తే హైదరాబాద్ :** అడ్డ గూడూరు మండల కేంద్రంలో గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రోజు రోజుకి పెరుగుతున్న మాదకద్రవ్యలు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత గురి కావడం జరుగుతుంది దీనివలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి దీనికి యువతలో చైతన్యం రావడానికి గాను సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు మా పల్లె శంకర్, బోనాల నరేందర్, రంగన్న, మందుల కృష్ణ చరణ్,లింగస్వామి, సురేష్ తేజ, శంకర్, సిద్దు,సంధ్య,లావణ్య,రేవతి, జహంగీర్,కిట్టు, తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి శిశుమందిర్ లో అక్షరాభ్యాస కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :**
బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. అర్చకులు రుద్రభట్ల శివకుమార్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి పాఠశాలలో పూజ, సంకల్పము, అగ్ని ప్రతిష్టాపణ, సరస్వతి మంత్ర ప్రయుక్తి ఏకాదశి గాయత్రి యజ్ఞం, శ్రీ సరస్వతి అష్టోత్తరం, అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఘనంగా జరిపించారు. బెల్లంపల్లితో పాటు కన్నెపల్లి, భీమిని,తాండూర్, కాసిపేట మండలాల నుండి తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తరలివచ్చారు. వందకు పైగా చిన్నారులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.వసంత పంచమి వేడుకల్లోపాలుపంచుకునేందుకు భారీగా మహిళలు తరలి రావడంతో పాఠశాలలోని జ్ఞాన సరస్వతి దేవాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో శిశు మందిర్ పాఠశాలల అకాడమిక్ ఇంచార్జి పూదరి సత్యనారాయణ,ప్రబంధకారిణి సభ్యులు బాల సంతోష్, పుల్లూరి వెంకటేష్, కమల్ లాహెూటి, రాజులాల్ యాదవ్, జనహిత సేవా సమితి సభ్యురాలు, రచయిత హనుమాండ్ల రమాదేవి ,మాతృభారతి కోఆర్డినేటర్ కొలుగూరి సౌజన్య, జాగాటి కల్పన, లలితామారు, సుష్మ లాహెూటి, పల్లెర్ల సింధుజ, బాల కావ్య,నేహా, పరిమళ, సజ్జనపు శృతి, రాజ్యలక్ష్మి, ప్రియాంక సోమాని లతో పాటు పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.





# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి

**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు చేవెళ్ల మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో మంగలి నరేష్ స్వయం ఉపాధిలో భాగంగా నూతన బార్బర్ షాప్ ను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు యువతి యువకులు పెద్ద చదువులు చదివిన ప్రభుత్వాలు వారికి ఉద్యోగ కల్పన చేయలేకపోతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు యువత ఆందోళన చెందకుండా చెడు మార్గాలను అన్వేషించకుండా ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి ఆలోచనలతో ముందుకు సాగాలని ఈ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని తెలిపారు ఈ సందర్భంగా నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సీనియర్ నాయకులు డాక్టర్ చౌరీలు వినోద తదితరులు పాల్గొన్నారు



# చలో కొత్తగూడెం యాత్రకు మద్దతు తెలిపిన సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెడ్డల విజయ్ కుమార్





**నమస్తే హైదరాబాద్ :** సింగరేణిలో మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గోలేటి జిఎం కార్యాలయం నుంచి ప్రారంభించిన చలో కొత్తగూడెం పోరు యాత్ర బెల్లంపల్లి కి చేరుకుంది. వారికి సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెడ్డెల విజయ్ కుమార్ స్వాగతం పలికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటు స్థానిక తిలక్ స్టేడియం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పోరు యాత్రలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమలవేసి మారుపేర్ల సమస్యపైన వినతి పత్రం అందజేశారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ

మారుపేర్ల సమస్య ఎదురుకుంటున్న కార్మికులకు పిల్లలకు వెంటనే న్యాయం చేయాలని, వారి యొక్క న్యాయమైనా డిమాండ్ ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. గుర్తుంపు సంఘం ఏఐటియూసీ రాబోయే స్టక్చర్ మీటింగ్ లో మాట్లాడి వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం తరుపున అయన డిమాండ్ చేశారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు:

**నమస్తే హైదరాబాద్ :**
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శిశు మందిర్ స్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో మూడు అడుగుల ఎత్తు, రెండున్నర క్వింటాళ్ల బరువు గల నూతన సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 55 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. జయప్రకాష్, రామ్మోహన్, కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి, గోపాల్, కోశాధికారులు విశ్వనాథ్, దిలీప్, సాంగ్ పెద్దలు సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, జిల్లా సహ కార్య వాహ నర్సింలు, నాగిరెడ్డి, అచ్చిరెడ్డి, కనకయ్య, పాఠశాల మాతాజీల బృందం, పోషకులు పాల్గొన్నారు.



# తిరోగమన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాదులో జరుగు మహాధర్నను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**నమస్తే హైదరాబాద్ :** శనివారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా ఉన్నదని ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన సుందరయ్య పార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేవర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపంగా ఉండనున్నదని అన్నారు. ప్రజల జీవితాలకు, శ్రామికుల బతుకు దెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరెట్ అనుకూల కేంద్ర బడ్జెట్ బడాబాబుల బోజ్జలను మరింత నింపేలా, మధ్య తరగతి ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ఉన్నాదని అన్నారు. నూతన ఆర్థిక విధానాలను మరింత ప్రమాదకంగా అమలు జరిపేందుకు ఈ బడ్జెట్ ప్రోత్సకరంగా ఉన్నదని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలకు, కార్మికులకు, కర్షకులకు, అన్ని వర్గాల తరగతులకు ఇబ్బందులు తెచ్చే ఈ బడ్జెట్ ను అందరూ వ్యతిరేకించాలని అందుకు నిరసనగా ఈనెల 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూలకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి,గుంటోజి శ్రీనివాస్ చారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..